**PRESS MONITOR**

Publication : Namasthe Telangana
EdItion : Hyderabad
Date : February 22, 2017

# హెచ్‌ఎస్‌ఐఎల్ నూతన శ్రేణి ఎయిర్‌కూలర్లు

## రెండు నెలల్లో రాష్ట్రంలోని రెండు ప్లాంట్ల నుంచి ఉత్పత్తి ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21:** పముఖ సానిటరివేర్ కంపెనీ హెచ్‌ఎస్‌ఐఎల్ లిమిటెడ్..రాష్ట్రంలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన రెండు యూనిట్లు వచ్చే రెండు నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్‌కు అత్యంత సమీపంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ పైపులు, వాటర్‌హీటర్లకోసం సెక్యూరిటీకి సంబంధించి పరికరాలు తయారు చేసే యూనిట్‌లో ఏప్రిల్ నుంచి ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు కంపెనీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సొమెనీ తెలిపారు. వీటితోపాటు రాష్ట్రంలో వాటర్ హీటర్ యూనిట్‌ను ఇక్కడే ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఆయన సంకేతాలిచ్చారు. యూరోప్‌కు చెందిన అట్లాంటిక్ ఇంటర్నేషనల్‌తో కలిసి ఇక్కడే యూనిట్‌ను నెలకొల్పే అవకాశం ఉందని హిండ్‌వేర్ పేరుతో మార్కెట్లోకి నూతన శ్రేణి ఎయిర్‌కూలర్లను విడుదల చేసిన అనంతరం ఆయన విలేకరులతో చెప్పారు. 18 లీటర్ల నుంచి 100 లీటర్ల లోపు సామర్థ్యం కలిగిన ఈ ఎయిర్‌కూలర్లు రూ.8,990 నుంచి రూ.17,990 మధ్యలో లభించనున్నాయని ఆయన తెలిపారు.